19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 25 మార్చి 2025 పేజీలు : 8

### ధరణి దరఖాస్తుల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 24 :** ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలసి సమీక్ష నిర్వహించారు. ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం రానున్న రబీ ప్యాడి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు సౌకర్యం కల్పించాలని మి పరిధిలోని ఐకెపి కేంద్రాలను సందర్శించి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి,ఎస్ లత, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు, పాల్గొన్నారు.

# మూడో కన్నుపై మున్సిపాలిటీ కుట్రకోణం

◆వివాదస్పదంగా మున్సిపల్ తీరు








**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 24 :** నేరాలు ఘోరాలు అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఎంతో శ్రమించి ఏర్పాటు చేసిన మూడో కన్నుపై మున్సిపాలిటీ ఉద్యోగులు కుట్రను పోలీసులు చాకచక్యంగా చేదించారు. ఉద్యోగుల నిర్వాకంపై జగిత్యాల పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటు న్నారు. నేరాల నియంత్రణ కోసం జగిత్యాల పట్టణంలో పలు కూడళ్లలో ప్రభుత్వ నిధులు, పలు సంఘాల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కేబుళ్లను కొందరు మున్సిపల్ సిబ్బంది ఉద్దేశ్య పూర్వకంగా ధ్వంసం చేయడం కలకలం రేపింది. కొందరు మున్సిపల్ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడగా వారికి పోలీసులు జరిమానాలు విధించారు. దీంతో మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ ఏఈ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న నక్క భూంరాజ్, జాకీ లు పట్టణంలో ని పలు ప్రధాన కూడళ్లలోని సిసి కెమెరాల కేబుళ్లను ధ్వంసం చేసి సిసి కెమెరాలు పని చేయకుండా చేశారు. గతంలో తెలంగాణ ఉద్యమం, పలు నిషేధిత సంస్థల, అసాంఘిక కార్యక్రమాల నియంత్రణతో పాటు దొంగతనాలు, నేరాల నియంత్రణలో ఎంతగానో ఉపయోగపడ్డ సిసి క్యామేరాలను బాధ్యతలో ఉన్న పూరపాలక అధికారులు, సిబ్బంది నిర్వీర్యాం చేయడం పలు విమర్శలకు తావిస్తుంది. గత రెండు రోజులుగా సిసి కెమెరాలు పని చేయకపోవడంతో పోలీస్ అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా సిసి కేబుళ్లను మున్సిపల్ సిబ్బంది ధ్వంసం చేసినట్లు నిర్ధారించారు. నిత్యం ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, ఆవంఛానీయ సంఘటనలు జరిగినప్పుడు సిసి కెమెరాల పూటేజీ కీలకంగా మారుతుంది. సిసి కెమెరాల కేబుళ్లను ధ్వంసం చేసి సిసి కెమెరాలు పని చేయకుండా చేయడంతో పోలీసులు తీవ్రంగా పరిగణించి సదరు మున్సిపల్ ఏఈ, సిబ్బందిపై కేసు నమోదు చేశారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన ప్రభుత్వ శాఖ అధికారి, సిబ్బంది ప్రభుత్వ అస్తులనే ధ్వంసం చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారికంగా గుర్తింపు

# కల్పించేలా శిక్షణ అందించాలి

◆కోవిడ్‌లో ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులే

◆పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 24 :** వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతు న్నాయి అన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా

2లో

### సంస్కృతికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్

# "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలు




**చురకలు ప్రతి నిధి, కరీంనగర్, మార్చి, 24 :** విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సామాజిక అవగాహన చాలా అవసరం అని మరియు వీటితో విజయాన్ని పరిపూర్ణంగా సాధించడమే కాకుండా సమాజంలో వ్యాప్తి చెందుతుందని ప్రముఖ రచయిత & ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అట్టహాసంగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా సమాజంలో జరుగుతున్నటు వంటి పలు విషయాలను సమగ్రంగా తెలుసుకొని సమాజం పట్ల పూర్తి అవగాహన ను కలిగి ఉండాలని చెప్పారు. ముఖ్యంగా నేడు సమాజంలో సాంకేతిక పరంగా అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నయని ఈ విప్లవాల పట్ల చాలా జాగ్రత్త వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు చాలా మార్గదర్శకమని నరేందర్

2లో

## అధికారికంగా గుర్తింపు కల్పించేలా శిక్షణ అందించాలి


**మొదటి పేజీ తరువాయి...**ఆర్ఎంపి పి.ఎం.పి లకు ఆటకం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, ఆంజనేయులు,మురళి,రాజేష్, గుమ్మడి సంతోష్,అశోక్,ఆర్.ఎం.పి పిఎంపీల మండల అధ్యక్షులుగా చెలిమెల మల్లేష్,ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం.డి. సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల కేబుళ్లను ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 24 :** జగిత్యాల పట్టణంలో పలు ప్రధాన చౌరస్తాల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల పట్టణ పోలీసులు తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలో 2023లో జగిత్యాల మున్సిపాలిటీ వారు టియుఎఫ్ఐడీసీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, 2024 జులై నెలలో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సామాజిక బాధ్యత గల సంస్థల వద్ద నుండి సీసీ కెమెరాల కొరకు సేకరించిన నిధులతో మరమ్మతులు చేసి జగిత్యాల పట్టణంలోని పలు చౌరస్తాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు వాటికి సంబంధించిన కేబుళ్లను జగిత్యాల టౌన్ పోలీస్ వారికి ఎలాంటి సమాచారం లేకుండా జగిత్యాల పట్టణ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎలక్ట్రికల్ విభాగంలో సిబ్బంది నక్క భూమరాజ్, జాకి అనే వ్యక్తులు పాత బస్టాండ్, లడ్డు ఖాజా, బాలాజీ థియేటర్, న్యూ బస్టాండ్, ఆర్డీఓ చౌరస్తా, తీన్ ఖని మరియు మంచినీళ్ళ బావి ఏరియాలో ఉద్దేశపూర్వకంగా సీసీ కెమెరాల సంబంధించిన ఫైబర్ కేబుళ్లను సుమారు రూ. 60 వేల నష్టం కలగజేసే విధంగా కట్ చేసి వాటిని ధ్వంసం చేసి వాటిని పనిచేయకుండా చేశారు. ఈ విషయం పోలీసులు శాఖ దృష్టిలోకి రాగ ఏమైందని తెలుసుకోగా సదరు మున్సిపల్ సిబ్బంది జగిత్యాల మున్సిపల్ లో పనిచేస్తున్న ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ అనిల్ ఆదేశాల మేరకే మేము కట్ చేశానని చెప్పడంతో, ఈ విషయాన్ని తెలుసుకున్న జగిత్యాల టౌన్ పోలీస్ సదరు మున్సిపల్ ఏఈ అనిల్, సిబ్బంది నక్క భూంరాజ్, జాకీ ఇద్దరు వ్యక్తులపై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ పోలీసులు తెలిపారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో సోమవారం మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టాపన చేసి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నవగ్రహ పుణ్య వాచకం నిర్వహించారు. అలాగే నవగ్రహ పూజలను నిర్వహించడం జరిగింది. మహిళలు భారీ ఎత్తున హాజరై బొడ్రాయి వద్ద అభిషేకం హెూమం నిర్వహించారు. అమ్మవారికే వద్ద సమర్పించారు. వెద పండితులు శేషం కృష్ణమూర్తి మరియు సురేష్ ల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య భారీ ఎత్తున పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. గుండారం గ్రామ ప్రజలంతా ఒకే చోట వచ్చి బొడ్రాయి పూజలను నిర్వహించడం జరిగింది.

### సంస్కృతికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్

# "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలు





**మొదటి పేజీ తరువాయి...**రెడ్డిని ప్రశంసించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు గారు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనియంచాలని సూచిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తూ సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పట్టు సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో మరియు క్రీడా పోటీలలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు నాటికలు, నృత్యాలు & పాటలు చాలా అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి క్షతగాత్రునికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలి

- అధైర్య పడవద్దు అండగా ఉంటా
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల దుద్దిళ్ళ దుద్దిల్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** ప్రతిక్షేతగాత్రుని పూర్తిస్థాయిలో చికిత్స అందించాలని అలాగే భయపడవద్దు అండగా ఉంటానని, క్షతగాత్రులను తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆత్మీయంగా పలకరించి భరోసా కల్పించారు. ఇటీవల మంథని మండలం నాగేపల్లి స్టేజి వద్ద ఆటో బోల్తా పడి చికిత్స పొందుతున్న వారిని మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం రాత్రి పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి నేను మీకు ఉన్నానని ధైర్యాన్ని ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందిని మంత్రి కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... వాహనాలు నడిపేట పుడు, వాహనాలను ప్రయాణించేట పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాద నివారణకు జాగ్రత్త ఒక్కటే పరిష్కారమని ఆయన తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మడత రమేష్, గోదావరిఖని సిఐ ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీరాంభట్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 24 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి



**చురకలు ప్రతినిధి, శామీర్ పేట, మార్చి 24 :**

శామీర్ పేట మండలం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నాడు ఉదయము దాదాపు 08:30 గంటల సమయంలో తుర్కపల్లి విలేజ్ కి చెందిన షాదుల్లా (27)సం. వృత్తి: రాపిడో వాహనం, తుర్కపల్లి గ్రామం అతను కొల్తూర్ వైపు నుండి తన ఇంటి వస్తుండగా ఆర్ కె ట్రావెల్స్ కి చెందిన బస్సు టి ఎస్ 08యూజె 6299 అతి వేగంగా వస్తు భారత్ బయో టెక్ సమీపములోకి రాగానే ఎదురుగా వస్తున మృతుని షాదుల్లా ఆక్టివ టిఎస్ 08జెఎ 8085కి ఢీ కొట్టగా తలకు బలమైన తీవ్ర రక్త గాయాలు అయ్యి సంఘటన స్థలంలోనే అకస్మాత్తుగా చనిపోయాడు. ఈ మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్టుపల్లి, మార్చ్ 24 :** ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవనంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మెట్ పల్లి టౌను మెట్ పల్లి మండలం కు చెందిన 30 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణం కు చెందిన 11 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 3.85500. లక్షలరూపాయలు పంపిణీ జరిగిందని మెట్ పల్లి మండలం కు చెందిన 19 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 8.55500. లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఈరోజు 30 మందికి కలిపి 12, లక్షల నలభై ఒక్క వెయ్యి రూపాయలు పంపిణీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటి నుంచి కోరుట్ల నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దాదాపు రెండు కోట్ల 50 లక్షల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు అన్ని విధాల లబ్ధి చేకూర్చిందని ఆరోగ్య విషయంలో అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స వారికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద చేయూతనిస్తుందని గత ప్రభుత్వం కంటే అత్యధిక నిధులు కేటాయించిందని అలాగే నిరుద్యోగుల కోసం కొత్తగా సబ్సిడీతో రుణ సౌకర్యము కల్పిస్తుందని దీనిని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ ,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, ట్రస్ట్ చైర్మన్ సంతోష్ రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్ ,మాజీ కోఆప్షన్ మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ ,గంగ స్వామి, ముఖిమ్, జాకీర్ శంకర్, రామానుజం,అమ్ముల రాహుల్ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 24 :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధి కారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ లు మధుసూధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఆశాల ముందస్తు అరెస్టు

**-ఆందోళనకు వెళ్లకుండా ఆశాలను అడ్డుకున్న పోలీసులు**



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 24 :** తమ డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణలోని ఆశ వర్కర్లు ఆరోగ్య కమిషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వగా జగిత్యాల జిల్లాలోని ఆశాలు, సీఐటీయు జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన ను జగిత్యాల టౌన్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం వదిలిపెట్టారు. హైదరాబాద్ లోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయంలో నిరసన చేయడానికి వెళ్లకుండా ఆశా వర్కర్లను పోలీసులు ఎక్కడిక్కడ అడ్డుకున్నారని ఈ పద్ధతి సరికాదని సి ఐ టియు జగిత్యాల జిల్లా కో- కన్వీనర్ ఇందూరి సులోచన, ఆశా కార్యకర్తలు వసంత, సంధ్య, మంజుల, జలజ, లక్ష్మీ, మమత, విజయ, స్వరూప లు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సులోచన, ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రస్తుతం ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం తక్కువ వేతనాన్ని ఇస్తుందని, దీంతో తమకు వేతనాన్ని కనీసం రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినందుకు ఆర్థిక భరోసా కింద రూ.50 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. ఇక మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబాలకు రూ.50 వేల సహాయం, విధుల్లో ఉండగా మరణించిన వారి కుటుంబాలకు మట్టి ఖర్చుల కోసం రూ.50 అందించాలని పేర్కొంటున్నామని వివరించారు. ఉద్యోగ భద్రతతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలంటూ ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడితే ప్రభుత్వం అడ్డుకోవడం సమంజసం కాదని సులోచన పేర్కొన్నారు.

# పరామర్శ



**చురకలు విలేకరి, వెల్గటూర్, మార్చి 24 :** వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ రమేష్ మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మాజీ మంత్రి వెంట పార్టీ అధ్యక్షులు రాంచరణ్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతి, జూపాక కుమార్, పెద్దూరి భరత్, గుండ జగదీష్, రంగు తిరుపతి, సింహాచలం జగన్, మాజీ సర్పంచ్ మారం జలెందర్, మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం, చుంచు మల్లేశం, మెరుగు జానీ, సనీల్, నాయకులు తదితరులున్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి మార్చ్ 24 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో బిల్లు ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ గా బీసీ పట్టణ నాయకులు అందే మారుతి బాపూజీ ని నియమించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువా పూలమాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు,గంగోని సురేష్, సాదుల్ల అంజయ్య ,జిందం ప్రతాప్ ఆవుల శ్రీకాంత్,మార్గం గణేష్ నాగరాజు,తుపాకుల భోజన్న నందకిషోర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సులుగా ఎంపికైన వేములకుర్తి శ్రీధర్,మధులత

**-జగిత్యాల జిల్లా కేంద్రంలో డియం అడ్ హైచ్ ఓ ద్వారా నియామకం**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామనికి చెందిన తోపారపు మధులత,బండమిది శ్రీధర్ లు కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా స్టాప్ నర్సు ఉధ్యోగం సాదించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యదికారి కె ప్రమెద్ కుమార్ ఇబ్రహింపట్నం ఆరోగ్య కేంద్రంలో మధులత ను,కథలపుర్ ఆరోగ్య కేంద్రం లో స్టాఫ్ నర్స్ గా నియమిస్తు నియామక పత్రలు అందచేశారు.కాగ విరి నియమకం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతుల్లో ఆందోళన



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 24 :** మెట్ పల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం ఈదురు గాలులతో కూడిన రాళ్ళవర్షం కురవడంతో పంట పొలాలకు కాకుండా మామిడి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. రంగరావుపెట్ గ్రామాల్లో రాళ్ళతో వర్షం కురవడంతో చేతికి వచ్చే సమయంలో పంట పొలాలు,మామిడి తోటలలో మామిడి కాయలు రాలిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వచ్చినట్లు తెలుపగా దాదాపు 70ఎకరాల వరకు మామిడి రైతులు నష్టపోయినట్లు ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# రామజీపేట్‌లో నాటు తుపాకి కలకలం

**-కల్లుమాండ్వాలో తుపాకీ చూపించి లక్ష డిమాండ్**
**-పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు**
**-విచారణ జరుపుతున్నట్లు పోలీసుల వెల్లడి**





**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 24 :** తపంచాతో తిరుగుతున్న ఇరువురు వ్యక్తులను పట్టుకున్న సంఘటన రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో తపంచాతో సంచారిస్తున్న ఇరువురు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బీహార్ కు చెందిన వ్యక్తులుగా అనుమానిస్తున్న వ్యక్తులు ఇరువురు చింతలూర్ గ్రామంలోని కల్లు మండవాలో కల్లు తాగి అనంతరం అక్కడే ఒకరిని తపంచాతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడి అరుపులతో గ్రామస్తులు పరుగున రాగ గమనించిన సదరు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. కాగా సదరు వ్యక్తులను గ్రామస్తులు వెంబడించగా రామాజీపేట గ్రామంలోని ఓ గుత్తేదారు అద్దె ఇంట్లో వీరికి సంబంధించిన సదరు వ్యక్తుల వద్దకు చేరి వారి ఇంట్లోకొరబడి తలదాచుకోగా వీరిని వెంబడించిన వ్యక్తులు గ్రామస్తుల సహకారంతో పట్టుకొని చితకబాదారు. వారి వద్దతనిఖీ చేయగా వారి వద్ద తపంచా, బుల్లెట్ లభించగా అదుపులోకి తీసుకొని గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 24 :** ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ రాము అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకొని సోమవారం వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. అనంతరం వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ సర్పంచ్ మారం జలెందర్, మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం, చుంచు మల్లేశం, మెరుగు జానీ, ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## శ్రీకృష్ణవేణిలో గ్రాడ్యుయేషన్ డే




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 24 :** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ లో గల శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ ప్రి ప్రైమరీ విద్యా విధానంలో భాగంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, మూడు సంవత్సరాల విద్య విద్యా విధానం పూర్తి కాబోయే సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు, ఉపన్యాసాలు, పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, నిహారిక,దివ్య, మల్లీశ్వరి, మైథిలి, ఫెరోజ్, శిరీష, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**-ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను పూర్తి చేసి ప్రారంభించాలి**
**-అసెంబ్లీలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 24 :** కోరుట్ల నియోజకవర్గంలోని పాఠశాలల, ఆస్పత్రుల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, వాటికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను పూర్తి చేసి ప్రారంభించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని ఆస్పత్రులు, పాఠశాలల గురించి ప్రతి సమావేశంలో చెబుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. మెట్పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలల అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని, నిధుల మంజూరు చేసి వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెట్పల్లి, కోరుట్ల పట్టణాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయని, సరిపడా నిధులు లేకపోవడంతో భవనాలు పూర్తి కావడం లేదని, నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు 80 శాతం పూర్తి అయ్యాయని, మిగితా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలన్నారు. మెట్పల్లి, కోరుట్ల పట్టణాల్లో గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లను నిర్మించిందని, అవి ఇంకా అలాట్మెంట్ చేయలేదని, త్వరగా పాత్రికేయులకు అలాట్మెంట్ చేయాలని కోరారు. ఉర్దూ మీడియం జూనియర్ లెక్చరర్ పోస్టులు 59 ఖాళీగా ఉన్నాయని, అండర్ రూల్ 22 హెచ్ 2లో ఆ సీట్లు రిజర్వ్డ్ అయి ఉన్నాయని, వాటిని డిరిజర్వ్ చేస్తే ఓపెన్ కేటగిరిలో మైనార్టీలకు ఉపయోగపడుతాయన్నారు.

### మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా

# వి. అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, మార్చి 24 :** వి. అనిల్ కుమార్ గారు ఈరోజు మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా, మెట్‌పల్లి ప్రజలకు ఆయన కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.

**శాంతిభద్రతల పరిరక్షణ:** మెట్‌పల్లిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**రోడ్డు భద్రత:** రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువకులు అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

**సైబర్ నేరాలు:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు.

**మహిళా భద్రత:** మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

ప్రజా సహకారం: ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతో మెట్‌పల్లిలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కఠిన చర్యలు: శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

**అందుబాటు:** ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించ డానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.వి. అనిల్ కుమార్ మెట్‌పల్లి ప్రజలకు అందుబాటులో ఉంటారని,వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు.

### రైతులకు మెరుగైన

# సేవలందించడానికే పొలంబాట



**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 24 :** రైతులకు మెరుగైన సేవలందించడానికే టీజీ ఎన్పిడిసిఎల్ ఆధ్వర్యంలో పోలంబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఏడి ఈ సింధూ శర్మ అన్నారు. సోమవారం బీర్పూర్ మండలంలోని తాళ్లధర్మారం, కమ్మునూరు గ్రామాల్లో పోలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ మోటార్ వద్ద కెపాసిటర్లను బిగించుకోవాలని, దీంతో నియంత్రికలు, మోటార్లు అధిక భారంతో కాలిపోకుండా ఉంటాయన్నారు.కాలిపోయిన నియంత్రికలను రవాణా చేయడానికి ఎన్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతుమిత్ర వాహనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్కు సంబంధించిన ఏమైనా సమస్యలుంటే అధికారులు, సిబ్బంది దృష్టి తీసుకెళ్లాలన్నారు.ఏఈ శ్రీనివాస్,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### బండి సంజయ్..దమ్ముంటే డీలిమిటేషన్‌తో

# దక్షిణాదికి అన్యాయం జరగదని ప్రధానితో ప్రకటన చేయించు

**-డీలిమిటేషన్ పై కనీస అవగాహన లేదు నీకు ..**
**-జిడిపి, డీలిమిటేషన్ మధ్య తేడా తెలియని అజ్ఞాని బండి సంజయ్..**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 24 :** కేంద్రమంత్రి బండి సంజయ్ దమ్ముంటే..దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని నరేంద్ర మోడీతో ప్రకటన చేయించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. అసలు బండి సంజయ్ కి డీలిమిటేషన్ ప్రక్రియపై కనీస అవగాహన లేదని, అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారని పేర్కొన్నారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ దేశంలో పార్లమెంటు నియోజక వర్గాల డీలిమిటేషన్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నైలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాన్ని దోపిడి దొంగలు ముఠా సమావేశంగా బండి సంజయ్ అభివర్ణించడాన్ని రాజేందర్ రావ్ తప్పుపట్టారు. బాధ్యత యుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ కి కనీసం డీలిమిటేషన్ ప్రక్రియ పై అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని మండిపడ్డారు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ దొంగల ముఠాతో బిజెపి లోపాయికార ఒప్పందం చేసుకుందో ప్రజలందరికీ అర్థమైందని ఆరోపించారు. అందుకోసమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదని, కేసుల భయంతోనే బిజెపికి లొంగిపోయిందని ధ్వజమెత్తారు.కెసిఆర్ ప్రధాని మోదీకి భయపడే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరెండర్ అయ్యారని ఘాటుగా విమర్శించారు.డీలిమిటేషన్ విధానంతో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్ దెబ్బతింటుందని, ఆ సోయి తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ కి లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. దేశ జిడిపికి, లిమిటేషన్ కు మధ్య అవినాభావ సంబంధం ఉంటుందని, ఆ జ్ఞానం కేంద్రమంత్రి బండి సంజయ్కి లేకపోవడం విస్మయం కలుగుతుందన్నారు.డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్ దెబ్బ తింటుందని, పార్లమెంట్లో ప్రాతినిధ్యం తో పాటు అన్ని రంగాల్లోనూ అన్యాయం జరుగుతుందని తెలిపారు. నిధుల కేటాయింపుల్లోనూ నష్టం జరుగుతుం దన్నారు. జనాభా ప్రాతిపదికన చేపట్టే డీలిమిటేషన్ విధానంతో అధికారం కేంద్రీకృతమై నియంతృత్వం పెరిగి పోతుందని, కేవలం నాలుగైదు రాష్ట్రాలే దేశ భవిష్యత్ ను శాసించే దుస్థితి ఏర్పడుతుందన్నారు.రాష్ట్రాలు సాధించిన అభివృద్ధికి తగ్గట్టు అన్ని రాష్ట్రాలకూ సమాన ప్రాతినిధ్యం ఉండేలా పార్లమెంట్ స్థానాల విభజన చేయాలని ఆయన పేర్కొన్నారు.50 ఏండ్లపాటు జనాభా ఆధారంగా సీట్ల పెంపును నిలిపేశారనీ,ఈ 50 ఏండ్లలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో అద్భుతమైన విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఇదే అదునుగా భావించి జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేయడం ఘోరమైన అన్యాయమన్నారు.దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీలో 36 శాతం వాటా ఇస్తున్నాయనీ,అయితే జనాభా మాత్రం 19 శాతమేననిఈ నేపథ్యంలోనే జనాభా ఆధారంగా కాకుండా జిడిపి ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రాతినిధ్యం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. దాంతో పాటు ఆర్థిక, పరిపాలనాభివృద్ధి వంటి అంశాలనూ కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలనీ, ఆర్థిక వృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.కులాల వారీగా దేశంలో జనగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని, జనాభా ప్రాతిపదికన నియోజకవ ర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు 100 సీట్లను కోల్పోతాయని తెలిపారు.పార్లమెంటు నియోజకవర్గాల పునర్వి భజన సర్వజనామోదంగా, న్యాయ సమ్మతంగా ఉండాలని డిమాండ్ చేశారు.543 సీట్లు ఉన్న లోక్ సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24శాతం (సీట్ల సంఖ్య 130) అని, పునర్విభజన తర్వాత ఏర్పడే కొత్త లోక్సభ సీట్లలో దక్షిణాదికి 33 శాతం వాటా సీట్లు ఇవ్వాలని, ఇదే దక్షిణాది రాష్ట్రాల డిమాండ్ అని ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ స్పష్టం చేశారని రాజేందర్ రావు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ 50 శాతం ఎంపీ సీట్లను పెంచాలను కుంటే.. అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్ సభ సీట్ల సంఖ్య 815 అవుతుందనీ , ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం అంటే.. 272 సీట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం కోరారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించిన అంశాలు ప్రయోజనకరంగా ఉన్నాయని వెలిచాల రాజేంద్రరావు చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడితే సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎంఎల్ఏ భరోసా కల్పించాలి

**-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 24 :** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించక పోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బతిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదని దీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళనలో రైతులు ఉన్నారని అందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు.వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలని అంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసి రైతులు ఆవేదన చెందుతున్నార న్నారు.ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అనిల్ కుమార్ మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 24 :** సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ప్రజా వైద్యశాల డాక్టర్ అనిల్ కుమార్ అనారోగ్యం తో సోమవారం మృతిచెందారు.కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గత నాలుగు రోజులుగా హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.ఆయన సుదీర్ఘ కాలంగా సిరిసిల్ల ప్రజా నీకానికి ప్రజా వైద్యశాల నెలకొలిపి వైద్య సేవలు అందించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆకుల భూమయ్య సార్ నాయకత్వంలో తెలంగాణ జనసభ స్థాపించారు.జనసభ ఆద్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డాక్టర్ అనిల్ కుమార్ అద్యక్షతన గతంలో బారీ బహిరంగ సభ నిర్వహించాడని గతంలో నక్సలైట్లకు వైద్యం అందజేశాడనే పోలీస్ ఆరోపణలు కూడా ఉన్నాయి. కీర్తి శేషులు డాక్టర్ పూర్ణచంధర్ తో సన్నహితంగా ఉండి ఆయన వద్ద డాక్టర్‌గా అనిల్ కుమార్ పనిచేసి సిరిసిల్ల ప్రాంతంలో మంచి గుర్తింపు పొందారు, అనంతరం సిరిసిల్ల పాత బస్టాండ్‌లో ప్రజావైద్యశాల స్వంతంగా నెలకోల్పిపలువురికి పలు వైద్య సేవలందించి పేరు ప్రతిష్టలు పొందారు.సిరిసిల్ల ప్రాంతంలోని ఆయన మిత్రులు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు.

## ఘనంగా వాసవి మాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 24 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు నుండి పుణ్యవచనము నవగ్రహా పూజ అష్టదిక్పాలక పూజ ప్రధాన కలశ స్థాపన హవనం అమ్మవారి అభిషేకం అలంకరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుండా చిన్న మల్లేశం గుప్త కార్యదర్శి అశోక్‌గుప్త కోశాధికారి రాజేశంగుప్తా జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బుసదశరథం గుప్త వేములవాడ ఆర్యవైశ్య సత్ర అధ్యక్షుల బుస శ్రీనివాస్‌గుప్త ఇతర మండలాల అధ్యక్షులు గ్రామస్తులు మహిళభక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

## క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 24 :** ఎల్లారెడ్డి పేట సామాజిక కేంద్రం వైద్యులు అరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించుటకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు బాబు,రఘు,ఓంకార్‌లు మాట్లాడుతూ రెండు వారాలకు పై బడి ఎవరికయినా దగ్గు,రాత్రిళ్ళు జ్వరం, చెమటలు వచ్చిన ట్లయితే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్షలు చేయించుకోవాలని కోరారు.వీలయినంత త్వరగా వైద్య పరీక్షలు చేయించుకుంటే క్షయ వ్యాధి బారిన పడకుండా వుంటారని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసుపత్రి వైద్యులతో పాటు ఆరోగ్య కార్యకర్తలు, ఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన తండాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు

**-100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**
**-11 లీటర్ల నాటుసారా పట్టివేత**
**-ముగ్గురిపై కేసు నమోదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 24 :** ఎల్లారెడ్డి పేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రాజన్న పేట, కిస్టు నాయక్ , గుండా రం గ్రామాలలోని గిరిజన తండాల్లో ఎల్లారెడ్డి పేట ఎక్సైజ్ సి ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన దాడుల్లో సిరిసిల్ల డి టీ ఎఫ్ ఎస్ ఐ శైలజ,కరీంనగర్ ఏ సి ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ ఐ మాజిద్ ల నేతృత్వంలో జరిగిన దాడుల్లో నాటు సారా తయారీకి నిలువ చేసిన వంద లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 11 లీటర్ల నాటుసారా ను పట్టుకొని నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి పేట ఎక్సైజ్ సి ఐ శ్రీనివాస్ తెలిపారు.నిషేధిత నాటు సారాయి తయారు,విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నాటు సారా తయారు దారుల,విక్రయ దారుల సమాచారం ఇవ్వాలని సి ఐ కోరారు.ఈ దాడుల్లోఎక్సైజ్ సిబ్బంది రాజు,కిషోర్,మల్లేష్,యోగి వర్మ,లలిత ,సుమన్,రాకేష్ లు పాల్గొన్నట్లు ఎక్సైజ్ సి ఐ తెలిపారు.



# హుజురాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్ నిర్మాణం పూర్తి చేయాలి

**-రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో బండి సంజయ్ నిర్లక్ష్యం**
**-త్రిష తోపాటు ద్రితి కూడా కోటి రూపాయలు ఇవ్వాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 24 :** హుజురాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్ కోసం గత ప్రభుత్వం 10 కోట్లు కేటాయించిందని, ఇప్పటికీ 20 శాతం వరకు కూడా పూర్తయిందని వెంటనే పూర్తయ్యేలా చేసి క్రీడాకారులకు మంచి క్రీడా మైదానాన్ని అందించాలని



హైదరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన నియోజకవర్గ సమస్యలతోపాటు 4అంశాలు మాట్లాడారు.కమలాపూర్ మండలంలో కూడా కోటి 75 లక్షలతో బస్టాండ్ నిర్మాణం జరిగిందని, కోటి రూపాయలు కేటాయిస్తే పూర్తిస్థాయిలో బస్టాండ్ నిర్మాణం అవుతుందన్నారు. అలాగే ఉప్పల్లో 45 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ని రెండుసార్లు ఇక్కడ నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి పార్లమెంటుకు పంపినప్పటికీ రైల్వే బ్రిడ్జి కట్టకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఉమెన్ అండర్ 19 క్రికెట్ కు ఎంపికయ్యారని అందులో త్రిషకి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల నజరానా అందజేసిందని అలాగే ద్రితి కి కేవలం 10 లక్షలు మాత్రమే ఇచ్చారని తనకు కూడా కోటి రూపాయలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# అనాధలను ఆప్తులుగా చూడడం పుణ్య కార్యక్రమం






**-అన్నదానం మహాదానం**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** అన్నార్తులను ఆదుకోవడం మహా పుణ్యమని అలాగే అన్నదానం మహాదానమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.సోమవారం వీర్లపల్లి గ్రామంలో.ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు సోమరా పు సత్యనారాయణ కోరుకంటి చందర్ వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు పిటి స్వామి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు వృద్ధులకు మరియు అక్కడికి వచ్చిన అధికారులకు విరాళాధాతలకు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ఆర్థిక సాయంతో భోజన సదుపాయం కల్పించడం జరిగినది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అనాధలకు నీడనిస్తున్న ఈశ్వర కృప రెండో వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు.అలాగే ఈశ్వర కృప అనాధాశ్రమం వారు అనాధలను చేరదీసి వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కాలంలో కొడుకులు సైతం తల్లిదండ్రులను కానడం లేదని దీంతో వారు వృద్ధాశ్రమాన్ని ఆశించాల్సిన దుస్థితి నెలకొంది అని అన్నారు. ఎవరు కూడా కన్న తల్లిదండ్రులను దూరం చేసుకోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు అనవేన లక్ష్మీరాజం జబ్బర్ ఖాన్ సాదుల వెంకన్న మేజిక్ రాజా మేజిక్ హరి దయా నర్సింగ్ జనగామ రాయనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మేజిక్ హరికి ఉగాది పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** గోదావరిఖనికి చెందినప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరి ఉగాది పురస్కారం అందుకున్నారు. విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది-ఉగాదిని పురస్కరించుకొని బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవ కళాబృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల కార్యక్రమంలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరికి ఉత్తమ మెజీషియన్ ఉగాది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. దాదాపు 40 సంవత్సరాలుగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోనేకాక పలు రాష్ట్రాలలో తన ఇంద్రజాల ప్రదర్శనలతో అలరించినందుకుగాను హరికి ఈ పురస్కారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, కొమ్మ కుమార్ యాదవ్, సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్, కార్యక్రమ నిర్వాహకులు తుమ్మల విజయ్, పులిపాక దేవేందర్, వీర్ల ప్రశాంత్, దాసరి రామస్వామి, జబర్దస్త్ ఫేమ్ వర్షిణి, యూ ట్యూబ్ నటి సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, మెజీషియన్ శశి ఇంద్రజాలం ఆకట్టుకుంది. కాగా హరి పురస్కారం అందుకోవడం పట్ల రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నిబంధనలు పాటించని పాఠశాలపై ప్రజావాణిలో ఫిర్యాదు




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 24 :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న గౌతమ హైస్కూల్పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బిసి యువజన సంఘ అధ్యక్షుడు బోగోజి ముఖేష్ ఖన్నా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముఖేష్ ఖన్నా మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరానికి ఇప్పటి నుండే అడ్మిషన్లు తీసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనలను పాఠశాల యాజమాన్యం పాటించడం లేదన్నారు. అధికారులు స్పందించి నిబంధనలను పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము,ప్రకాష్,రాజు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకం అమలు చేయాలి

**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 24 :** షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాస పథకం అమలు చేయాలని మాజీ జడ్పిటిసి కొల్ముల రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం అమలులో భాగంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్లోని నిరుద్యోగ యువతకు రుణాలను అందిస్తామని ప్రకటించి దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరిస్తుందని, ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఏలాంటి షరతులు లేకుండా రుణాలను అందించాలని, రుణాల కోసం దరఖాస్తు వెళ్లితే రేషన్కార్డు ప్రమాణికమని చెబుతున్నారని, ప్రభుత్వం స్పందించి రేషన్కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన వారికి రుణాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు రాజేశం, సాగి సత్యంరావు, వేరెళ్ల సుమన్ గౌడ్, తేలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**-మాజీ జడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్రావు, రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 24 :** పవిత్ర రంజాన్ మాసాం తం ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్ రావు, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు హైమద్ తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింప జేశారు.అనంతరం ముస్లింలతో పాటు వివిధ వర్గాలకు చెందిన నాయకులకు మిత్రులకు రంజాన్ సందర్భంగా భోజనాలు తీపివంటలతో విందు ఇచ్చారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి, డాక్టర్ జి అభినయ్,ఆర్.ఎం.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాతూరి ప్రవీణ్ రెడ్డి , ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్,జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థల చైర్మన్ ఎండి లతీఫ్,ప్రముఖ కాంట్రాక్టర్ అజీజ్ బాయి, నాయకులు బందారి బాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ ఎండి మజీద్,బుర్ర బాల్రి, శ్యామంతుల అనిల్, కిషన్ దాస్ పేట, ఎల్లారెడ్డిపేట మజీద్ కమిటీ సదర్ యాకూబ్,జహంగీర్, కమిటీ ప్రతినిధు లు జాఫర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దు

**-నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మంత్రికి విన్నవించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 24 :** జగిత్యాల జిల్లాలో ఇటీవల కురిసిన వడగళ్ల వానతో పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకునే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగళ్ల వానకు జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో మొత్తం 3376 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని,సుమారు 2138 మంది రైతులు నష్టపోవడం జరిగిందని, ధర్మపురి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తీవ్ర పంట నష్టం జరిగిం దని, ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్ గొల్లపెల్లి, పెగడపెల్లి మండలాలకు చెందిన సుమారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని,జిల్లా కలెక్టర్ ద్వారా వచ్చిన పంటనష్ట నివేదికను కూడా మంత్రికి అందించడం జరిగిం దని, దీనిపైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని, దానిపైన వారు కూడా సానుకూలంగా స్పందించారని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, 2 లక్షల రూపాయల మేర ఇంకా రుణ మాఫీ కానీ వారికి కూడా త్వరలోనే రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## వైభవంగా సామూహిక శ్రీరామరక్ష స్తోత్రం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 24 :** మెట్ పల్లి పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సోమవారం సామూహిక శ్రీరామరక్ష స్తోత్రం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, గౌరీ పూజలు నిర్వహించి, శ్రీరామనామాలు జపించారు. అనంతరం భద్రాచలం జరిగే శ్రీసీతారాముల కళ్యాణానికి అక్షింతల కోసం వద్ద నుండి బియ్యం గింజలను చేతితో ఒలిచి అక్షింతలు తీశారు. అనంతరం విద్యార్థులు, భక్తులకు ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో గుంటుక సుధారాణి, బచ్చు సరిత,లావణ్య, పూజ, వందన, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బచ్చు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 24 :** జగిత్యాల జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భారీ ఈదురు గాలులు, వడగండ్లు, అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న, వరి, నువ్వు, కూరగాయలు, తదితర పంటలు నెలకొరిగి దెబ్బ తిన్నాయని పేర్కొన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చే దశలో అకాల వర్షాల కారణంగా దెబ్బ తినడంతో రైతులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేసి రైతులకు తగిన నష్టపరిహారం అందేలా తగు చర్యలు తీసుకోని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి : ఎపిఎ. జి.యం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** సింగరేణి సంస్థలో ఉద్యోగంరావడం ఒకవరమని, గైర్హాజరు కాకుండా, బాధ్యతగా విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అన్నారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 4 గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం.కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకుడు కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట వాసికి ఉగాది పురస్కార్ అవార్డు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బుర్ర శంకర్ గౌడ్ కి ఉగాది పురస్కారం అందజేశారు. బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాలు గోదావరిఖనిలో అందజే యడం జరిగింది. దీనిలో భాగంగా బేగంపేటకు చెందిన ఉత్తమ గాయకుడిగా అవార్డు అందజేసినటువంటి . బిట్బిట్ డాన్స్ అకాడమీ సంస్థకు శంకర్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు . గత 30 సంవత్సరాల నుండి కళా రంగంలో సేవలు అందించినందుకు గాను . పరిసరాల పరిశుభ్రత ఎయిడ్స్ నిర్మూలన సారా నిషేధం.అక్షర ఉజ్వల పచ్చదనం పరిశుభ్రత మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అనేక సామాజిక జీతాలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నటువంటి శంకర్ గౌడ్ కు అవార్డు పట్ల ప్రముఖ రాజకీయ నాయకులు అభినందనలు హర్షం వ్యక్తం చేశారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీఎంకు ఎమ్మెల్యే వినతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :** పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్దపెల్లి ఎమ్మెల్యే విఆర్ రమణారావు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 21న కురిసిన అకాల రాళ్ళ వర్షం, వడగండ్ల వాన పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో రైతులు పంట నష్టపోయారని, వారికి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని, అందుకు నిధులు విడుదల చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. హైదారాబాద్ లో అసెంబ్లీ హాల్లో సీఎం ఛాంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే విజయ రమణారావు కలిసి పంట నష్టం, రైతులకు పరిహారం చెల్లింపుపై వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 2 మండలాల్లోని 11 గ్రామాల్లో 1035 మంది రైతులకు చెందిన వరి పంట దెబ్బతిందని, 6 మండలాల్లోని 28 గ్రామాల్లో 828 మంది రైతులకు చెందిన 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు వర్షం వల్ల నష్టం వాటిల్లిందని సీఎంకు తెలిపారు. అలాగే ఒక మండలంలోని గ్రామంలో 30 మంది రైతులకు సంబంధించి 20 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులతో పంటనష్టం సర్వే చేయించి ప్రాథమిక అంచనా రూపొందించామని పేర్కొన్నారు. తాను స్వయంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని పంటపొలాలు, మొక్కజొన్న చేన్లు, కూరగాయల తోటలను పరిశీలించి పంట నష్టంపై అధికారులతో సమీక్షించానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంటలు నష్టపోయారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటనష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. ఇందుకు గాను దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. అవసరమైన మేరకు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకుంటామని అభయమిచ్చారని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. నష్టపరిహారం తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు తొందరలోనే పరిహారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**చురకలు ప్రతినిధి హుజరాబాద్, మార్చి, 24 :** మండలంలో పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో సోమవారం మసీద్ ఆవరణములో జరిగిన రంజాన్ ఇఫ్తార్ భోజనం విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి ప్రణవ్ బాబు రంజాన్ ఇఫ్తార్ భోజన విందు కార్యక్రమంలో హుజూరాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అజీమ్ సోమవారం రోజు పెద్ద పాపయ్య పల్లి లో ఏర్పాటుచేసిన రంజాన్ ఇఫ్తార్ భోజనం విందు కార్యక్రమం హుజరాబాద్ మార్కెట్ కమిటీ సభ్యుడు మొహమ్మద్ చాంద్ పాషా ఏర్పాటు చేసిన ఈ రంజాన్ ఇఫ్తార్ భోజనం విందు ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి ప్రణవ్ బాబు మాట్లాడుతూ అందరం హిందూ ముస్లిం భాయి భాయి గా కలిసివలసి ఉండాలి ఒకరి పండుగలకు ఒకరు వెళ్లి శు భాకాంక్షలు చెప్పుకోవాల్సి న అవసరం ప్రతి ఒక్కరికి ఉంది రంజాన్ ఉపవాసం నెలలో ముస్లిం సోదరులు చాలా మంచిగా ఉంటూ ప్రతిరోజు ఐదు పూటలా నమాజు ఖురాన్ చదువుతూ అల్లాను ప్రార్థిస్తూ ఉంటారు అలాంటప్పుడు అందరం బాగుండాలని ముస్లిం సోదరులందరూ అల్లాను ప్రార్థించాలి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండాలని నేను కూడా అల్లాను ప్రార్థించినాను కనుక మీరు ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ భోజనం విందు కార్యక్రమంలో పాల్గొని మా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు కూడా ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కలిసి చెప్పటం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పెద్ద పాపయ్యపల్లి మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖాదర్ మహమ్మద్ సల్మాన్ మొహమ్మద్ మున్ను మొహమ్మద్ ఫయాజ్ మహమ్మద్ ముష్మ మహమ్మద్ అషు మొహమ్మద్ ఇస్మాయిల్ మొహమ్మద్ అక్బర్ రాజిరెడ్డి సయ్యద్ మసూద్ మహమ్మద్ బాబా మహమ్మద్ ఇమ్రాన్ సయ్యద్ సలీం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 24 :**కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు యూసుఫ్ లల్లును సోమవారం రాత్రి పలువురు ఘనంగా సన్మానించారు. ఆదివారం రోజున గోదావరిఖనిలో బిట్టు డ్యాన్స్ అకాడమీ వారికే అవార్డును అందుకోవడంతో అతని వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లల్లును శాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల మోహన్, భూంపల్లి రాజయ్య, కుక్క రవి, చింతపండు మధు, నల్లల్లి శంకర్, అప్సర్, బూస శ్రీనివాస్ ,చాట్ల రాయమల్లు, తాజ్, నగునూరి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యార్థులకు జోనల్ ర్యాంకులు, బంగారు పతకాలు



**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మార్చి, 24 :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని మరియు తద్వారా వారు అందులో నైపుణ్యం సాధించి నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జోనల్ స్థాయి గణిత ఒలింపియాడ్ లో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేష్ణాత్మకంగా తెలుపాలని తద్వారా వివిద అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని మరియు వివిధ స్థాయిలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని చెప్పారు. విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పించి మరియు విషయాలను తెలియ పర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తూ విజయం సాధింప చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో యస్. ఓ.యఫ్ వారు నిర్వహించిన జోనల్ స్థాయి గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన జతిన్ సిద్దార్థ్ 4వ తరగతి, సాయి విగ్నేశ్- 4వ తరగతి, పి.మాయాంక్ పేరటి - 5వ తరగతి, ఎ.విహన్ క్రిష్ణ- 5వ తరగతి, జోయెల్ దేవిన్ 65 తరగతి, బి.కార్తికేయ 6వ తరగతి, తన్మయి బొల్లి 7వ తరగతి, అవంతిక తిపిరెడ్డి - 7వ తరగతి మరియు తదితర విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలవడమే కాకుండా బంగారు పతకాలు సాధించి అత్యధిక సంఖ్యలో జోనల్ స్థాయిలో చాలా ప్రశంసనీయమైన ఫలితాలను సాధించిన సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటుచేసినటువంటి సభలో పుష్పగుచ్చాలను అందజేసి మరియు అర్హత పత్రాలను అందజేసి శుభాబినం దనలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆవిష్కర్త అవార్డు పొందిన

# రైతుకు ప్రత్యేక అభినందనలు



### -అదనపు కలెక్టర్ డి.వేణు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), మార్చి 24 :**

ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డిను అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు .పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు, తదితరులు పాల్గొన్నారు.